ప్రజాశక్తి

ఆదివారం 11 జూన్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

ఏపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ

ఉత్సాహంగా కౌలు రైతు రక్షణ యాత్ర

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, తోట్లవల్లూరు

కౌలు రైతుల చట్టాన్ని మార్పు చేయాలని, భూ యజమాని సంతకం నిబంధన తొలగించి.. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతు రక్షణ యాత్రకు కృష్ణాజిల్లాలో ఘన స్వాగతం లభించింది. అనకాపల్లి జిల్లా నుంచి ప్రారంభమైన జాతా, నెల్లూరు జిల్లాలో ప్రారంభమైన మరో కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరుకు చేరాయి. ఈ సందర్భంగా తోట్లవల్లూరులో శనివారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు జెండా ఊపి ప్రారంభించారు. తొలుత తోట్లవల్లూరు సెంటర్‌లో జరిగిన బహిరంగ సభకు ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం అధ్యక్షత వహించారు. సభలో ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ మాట్లాడారు. ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీపతి, కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, తదితరులు పాల్గొన్నారు. రెండు రాష్ట్ర జాతాలు రావటంతో కృష్ణాజిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలు జల్లి ఆహ్వానించారు. తోట్లవల్లూరు సెంటరు నుంచి ప్రారంభమైన పాదయాత్ర వల్లూరు పాలెం వరకూ కొనసాగింది. ఆదివారం ఉదయం వల్లూరు పాలెం నుంచి బయలుదేరుతుంది. ఉత్సాహంగా కౌలు రైతులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

... వార్తలు టబ్లాయిడ్ 4వ పేజీలో

హోరాహోరీగా బాక్సింగ్ పోటీలు

సత్తా చాటిన విశాఖ, నెల్లూరు, శ్రీకాకుళం బాక్సర్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

ఐదవ రాష్ట్రస్థాయి జూనియర్ బాల, బాలికల బాక్సింగ్ పోటీలు విజయవాడ ఆంధ్ర లయోలా కాలేజీలో శనివారం హోరాహోరీగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో బాలికల విభాగంలో 60 పాయింట్లు, పది గోల్డ్ మెడల్స్ తో విశాఖపట్నం జిల్లా మొదటి స్థానంలో, 18 పాయింట్లు, రెండు గోల్డ్, రెండు సిల్వర్, ఒక బ్రాంచ్ మెడల్ తో నెల్లూరు జిల్లా రెండో స్థానాన్ని దక్కించుకుంది. బాలురు విభాగంలోనూ విశాఖపట్నం జిల్లా 42 పాయింట్లు, ఏడు గోల్డ్ మెడల్స్‌తో మొదటి స్థానంలో నిలవగా శ్రీకాకుళం జిల్లా 24 పాయింట్లు నాలుగు గోల్డ్ మెడల్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో బెస్ట్ బాక్సర్లుగా ఎస్ దుర్గా స్మృతి శ్రీ (విశాఖపట్నం), ఏ నసీమా (శ్రీకాకుళం), బాలుర విభాగంలో బెస్ట్ బాక్సర్లుగా పి సుబ్రహ్మణ్యం (విశాఖపట్నం), డి ప్రవీణ్ (శ్రీకాకుళం) నిలిచారు. విజేతలకు ఎన్టీఆర్ జిల్లా ట్రాఫిక్ ఏసిపి ఎస్ సురేష్ కుమార్ రెడ్డి, సెంట్రల్ ఏసిపి భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ కె పురుషోత్తం, సీఈవో శశి కాంత్, ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణ్ దేవ్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వై వి ఎస్ ఉమామహేశ్వరరావు ట్రోఫీలు అందజేశారు. కెవిఆర్ ట్రావెల్స్ అధినేత నాగరాజు, వ్యాపారవేత్త అమర్నాథ్, సురక్ష బ్రెడ్ బ్యాంక్ సెంటర్ అధినేత సురేష్, సాయ్ కోచ్ డిఎన్‌వి వినాయక్‌ప్రసాద్ స్పాన్సర్లుగా వ్యవహరించారు.

అవినీతి నిర్మూలనలో యువత పాత్ర కీలకం

శ్రీధర్స్ సిసి సక్సెస్ మీట్‌లో వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

దేశంలో అవినీతి పెరిగిపోయిందని, అవినీతి నిర్మూలనలో యువత కీలకపాత్ర పోషించాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ఆడిటోరియంలో శ్రీధర్స్ సిసిలో శిక్షణ తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల విజయోత్సవ సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కష్టపడే మనస్తత్వం పెంపొందించుకోవాలని, ఇష్టపడిన పనిని కష్టపడి పనిచేస్తే అద్భుత విజయాలు సాధించవచ్చుని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, చక్కటి ప్రణాళికతో భవిష్యత్తు నిర్ణయించుకోవాలని అన్నారు. విజయవాడ నగరంలో బ్యాంక్ కోచింగ్, వివిధ ప్రభుత్వ సంస్థల్లో ప్రవేశానికి శిక్షణ అందించడంలో శ్రీధర్స్ సంస్థ మంచి కృషి చేస్తుందన్నారు. శ్రీధర్స్ సిసిఇ డైరెక్టర్ కె.శ్రీధర్ మాట్లాడుతూ 2021-22లో తమ వద్ద శిక్షణ పొందిన వారికి 5,693 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి. సీతారామరెడ్డి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

భవానీపురంలో మూడు ఇళ్లల్లో చోరీలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు ఇళ్లల్లో చోరీ చేసి బంగారు ఆభరణాలు దోపిడీ జరిగిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రామరాజ్యనగర్‌లో ముక్కు పద్మావతి, రాజు కుటుంబం నివాసం ఉంటున్నారు. ఇద్దరూ అప్పుడప్పుడు మార్యాపురం తన కుమార్తె వద్దకు వెళ్లి వస్తూ ఉంటారు. ఏప్రిల్ 6న మార్యాపురం వెళ్లగా వేసవికాలంలో అక్కడే ఉండి తిరిగి 10వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు వచ్చారు. ఇంటి తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించి లోపలికి వెళ్లి చూడగా బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. అలాగే రామరాజ్యనగర్‌లో కోన సునీత భర్త రాజుతో కలిసి నివాసం ఉంటోంది. ఆమె అమ్మకు ఆరోగ్యం బాగోకపోవడంతో మార్చి 9న పిల్లల్ని తీసుకొని వైజాగ్ వెళ్లింది. శనివారం ఇంటికి వచ్చి చూడగా బంగారు వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించింది. రావిచెట్టు సెంటర్ ప్రాంతంలో వరద లక్ష్మి, కుమార్ నివాసం ఉంటున్నారు. ఏప్రిల్ 4న కుటుంబమంతా విజయనగరం వెళ్లారు. భర్తకు అనారోగ్యంగా ఉండటంతో అక్కడే ఉండిపోయారు. శనివారం విజయవాడలోని వారి ఇంటికి తిరిగి వచ్చి చూడగా బీరువాలోని బంగారు వస్తువులు కనిపించలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులే

సిపిఎం సీనియర్ నాయకులు మధు

ప్రజాశక్తి-గంపలగూడెం: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా పని చేస్తోందని, రాష్ట్రంలోని వైసిపి ఛార్జీలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతుందని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు విమర్శించారు. మొదటి నుంచి ప్రజలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది కమ్యూనిస్టులేనని అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బొమ్మారెడ్డి గోపిరెడ్డి, జమలమ్మల జ్ఞాపకార్థం కుమారుడు మాధవరెడ్డి వితరణగా ఇచ్చిన స్థలంలో దాతల సహకారంతో నిర్మించిన పుచ్చలపల్లి సుందరయ్య స్మారక బస్‌షెల్టర్‌ను శనివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం మండల కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి అధ్యక్షత వహించారు. మధు మాట్లాడుతూ దేశానికి శాశ్వత స్వాతంత్రం కావాలని తెల్లదొరలు, జమీందారులకు వ్యతిరేకంగా అప్పటి ఆలిండియా కాంగ్రెస్ కమిటీలో కమ్యూనిస్టులు కరపత్రాలు పంచారన్నారు. నాడే కమ్యూనిస్టులు అనేక పోరాటాల్లో పాల్గొన్నారని, జైళ్లల్లో పెట్టారని, అయినా ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. ఇటీవల కాలంలో కమ్యూనిస్టులు బలహీన పడుతున్నారని వచ్చే ప్రచారంలో నిజం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బిఆర్ తులసిరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, పివి ఆంజనేయులు, తెలంగాణ నాయకులు దివ్వల నాగేశ్వరరావు, గంపలగూడెం మండల మాజీ కార్యదర్శి బి జె సుందర్రావు, నాయకులు చెరుకు వీరారెడ్డి, మీసాల గోపాలకృష్ణ, జానపాటి వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి బొమ్మారెడ్డి శివరామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు, పట్టుబడిన బైక్‌లు

మోటార్ సైకిళ్ల దొంగ అరెస్టు

ప్రజాశక్తి-ఎ కొండూరు : రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో మోటార్స్ సైకిళ్లను దొంగలిస్తూ 12 కేసుల్లో నిందితుడిగా ఉన్న మోటార్ సైకిళ్ల దొంగ కటకటాల పాలు అయ్యాడు. మైలవరం ఏసిపి ఎం రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ఏ కొండూరు మండలంలోని ఏ కొండూరు తండాకు చెందిన బాణావత్ మురళినాయక్ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో మోటార్ సైకిళ్లను దొంగలిస్తున్నాడు. గత నెల 20వ తేదీన ఏ కొండూరు అడ్డరోడ్డు వద్ద అలానే అదే రోజు రాత్రి కుమ్మరకుంట్ల గ్రామ సమీపంలో రెండు బైకులు చోరీకి గురవ్వడంతో ఏ. కొండూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందన్నారు. మైలవరం సబ్ డివిజన్ ఏసిపి ఎం రమేష్ ఆధ్వర్యంలో తిరువూరు సిఐ ఆర్. భీమరాజు, ఏ కొండూరు ఎస్సై ఆర్ అంకారావు సిబ్బందితో కలిసి మోటార్ సైకిళ్ల దొంగతనం కేసుల దర్యాప్తులో భాగంగా ఏ. కొండూరు అడ్డరోడ్డులో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి అనుమానితుడు గ ఉన్న మురళి నాయక్ ను విచారించగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో తాను చేసిన తాను చేసిన మోటార్ సైకిళ్ల దొంగతనాలను ఒప్పుకొని వివరాలను తెలిపినట్లు ఆయన చెప్పారు. నిందితుడు చెప్పిన వివరాల ప్రకారం 11 మోటర్ బైకులు ఒక టాటా ఏసీ వాహనాన్ని పలు ప్రాంతాల నుంచి స్వాధీనం చేసుకొని ఏ కొండూరు పోలీస్ స్టేషన్ లో భద్రపరిచినట్లు తెలిపారు. రికవరీ చేసిన వాహనాలు విలువ సుమారు పది లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితుడిని శనివారం ఏ కొండూరు రోడ్డు సమీపంలో అరెస్టు చేసి తిరువూరు కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మైలవరం : గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో ఒకరు మృతి చెందిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం గణపవరం గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి కి చెందిన రాచూరి రమేష్ (45)భార్యతో కలిసి కొండపల్లిలో బంధువుల ఇంట్లో జరుగుతున్న శుభకార్యానికి ద్విచక్ర వాహనంపై వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తుండగా గణపవరం సమీపంలోని గొల్ల వడుముల వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా రమేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

పైడిమర్రికి నివాళి

ప్రజాశక్తి- తిరువూరు : మనమంతా భారతీయులమని చాటి చెప్పే గీతం ప్రతిజ్ఞ అని, అటువంటి ప్రతిజ్ఞను రాసిన పైడిమర్రి వెంకట సు బ్బారావు చిరస్మరణీయుడని తిరు వూరు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్ అన్నా రు. స్థానిక నాగార్జున జూనియర్ కళాశాలలో పైడిమర్రి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. పైడిమర్రి చిత్ర పటానికి నివాళులు అర్పించిన రఘునందన్ మాట్లాడు తూ పౌరులలో దేశభక్తి, సోదరభావం వంటి లక్షణాలని పెంపొందించేందుకు పైడిమర్రి భారతదేశం నామాతభూ మి ప్రతిజ్ఞ రాశారని తెలిపారు. ఈకా ర్యక్రమంలో జెవివి ప్రతినిధి ఎం.రాం ప్రదీప్, కళాశాల ప్రిన్సిపాల్ కె.శేషగి రిరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై పోరాడిన మోహనరావు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : సిపిఎం 58వ డివిజన్ పార్టీ సభ్యుడు కెవిపిఎస్ నగర ఉపాధ్యక్షుడు గుడిశే మోహనరావు, నాలుగవ వర్ధంతి కార్యక్రమం సింగ్ నగర్ మాకినేని బసవపున్నయ్య భవన్ వద్ద శనివారం జరిగింది. మోహనరావు చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, కెవిపిఎస్, ఎన్టీఆర్ జిల్లా, కార్యదర్శి, జి నటరాజు, డప్పు కళాకారుల సంఘం, రాష్ట్ర కార్యదర్శి జి క్రాంతి కుమార్ లుపూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం సంతాప సభ ఎస్ కె నిజాముద్దీన్, సిపిఎం 58వ డివిజన్ కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. సభను ఉద్దేశించి సిహెచ్ బాబురావు మాట్లాడుతూ చొక్కాలు మార్చినట్టు పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో మోహనరావు లాంటి వ్యక్తులు సిపిఎం పార్టీలోనూ కెవిపిఎస్ లోను చివర వరకు కొనసాగటం ఆదర్శనీయమని అన్నారు. మున్సిపల్ కార్మికుడిగా పనిచేస్తూ కార్మిక సమస్యలపై నిరంతరం శ్రమించారని గుర్తు చేశారు. తనతోపాటు తను భార్య, పిల్లలు, అన్నదమ్ములందరిని పార్టీ వైపు ప్రజా సంఘాలలో పని చేయించడంలో ఎనలేని కషి చేశారని అన్నారు. ప్రజా సంఘాలు నిర్వహించిన సేవా కార్యక్రమాలకు తాను సహాయ సహకారాలు అందించారని చెప్పారు. మోహనరావు లాంటి వ్యక్తులు భౌతికంగా లేకపోయినా ఆయన లాంటి వాళ్ళు చేస్తున్న కషి మరువలేనిదని అన్నాను. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు,కె దుర్గారావు, నగర నాయకులు చింతల శ్రీనివాసరావు, యు శివలింగేశ్వరరావు, పి ఎస్ ఎన్ మూర్తి, పి సాంబిరెడ్డి, పాస్టర్ యోనాతన్, పి శేషయ్య, డి స్టీఫెన్ బాబు, కె కష్ణ మురారి, తదితరులు పాల్గొన్నారు.

బంగారు రుణాల అందజేతలో కెనరా బ్యాంక్ ముందంజ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బంగారం ఆభరణాలపై రుణాలు అందజేతలో కెనరా బ్యాంక్ ముందంజలో ఉందని ఆ బ్యాంక్ విజయవాడ సర్కిల్ జనరల్ మేనేజర్ పి. రవి వర్మ తెలిపారు. విజయవాడ ఊర్మిళానగర్‌లోని హెచ్.ఓ. కన్వెన్షన్ హాలులో కెనరా బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్ యునియన్ మూడవ రాష్ట్ర స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి కెనరా బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్ యునియన్ సర్వసభ్య సమావేశానికి కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ రవివర్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో కెనరా బ్యాంక్ మూడవ అతి పెద్ద బ్యాంక్‌గా గుర్తింపు ఉందన్నారు. 2022 సంవత్సరానికి కెనరా బ్యాంక్ లక్షా 27 కోట్లు గోల్డ్‌పై రుణాలు అందించామన్నారు. కెనరా బ్యాంక్‌లో పనిచేస్తున్న గోల్డ్ అప్రైజర్స్‌ను ఉద్యోగులతో పాటు సమానంగా చూస్తున్నామని, వారికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

మాట్లాడుతున్న కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ రవి వర్మ

ఆంధ్రప్రదేశ్ కెనరా బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్ యునియన్ రాష్ట్ర (సిబిజిఎయు) యూనియన్ జనరల్ సెక్రటరీ ఈదరాడ శ్రీనివాస్, ఏఐటియుసి ఆలిండియా సెక్రటరీ జి. ఓబులేసు ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ రవివర్మను భారీ పూలమాలవేసి, శాలువా కప్పి సత్కరించారు. అలాగే పలువురు అప్రైజర్స్‌కు జనరల్ మేనేజర్ చేతులమీదుగా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అప్రైజర్లు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి : హెచ్‌ఎం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అభివద్ధికి తన వంతు కషి చేస్తానని నందిగామ జడ్పీహెచ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పొదిలి విజయలక్ష్మి పేర్కొన్నారు. నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శనివారం ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ నందిగామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మంచి ప్రగతి సాధించే విధంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తామన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి మార్కులు వచ్చే విధంగా కషి చేస్తానని చెప్పారు. జూన్ 12వ తేదీన పాఠశాల పునః ప్రారంభం సందర్భంగా అడ్మి షన్లు జరుగుతున్నాయని తెలిపారు .పాఠశాలలో జూని యర్ ఇంటర్ క్లాసులు అడ్మిషన్లు జరుగుతు న్నాయన్నారు.

కల్వర్టు ఆధునీకరణకు చర్యలు : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-నందిగామ : మండల పరిధిలోని అంబారు పేట గ్రామ శివారు కలవర్టు ఆధునికరణకు చర్యలు తీసుకుంటామని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు పేర్కొన్నారు. నందిగామ మండలంలోని అంబారుపేట - కేతవీరునిపాడు గ్రామాల మధ్య గల కల్వర్టు వద్ద నీరు సరఫరా కాక పరిసర ప్రాంతం పంట పొలాల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంఎల్ఎ దష్టికి తీసుకురాగా శనివారం ఆయన రైతులతో కలిసి కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కల్వర్టు తూములను ఎత్తులో వేయటం వల్ల కింద నీరు సరఫరా కాక ఆగిపోవడం వలన పైర్లు కుళ్ళిపోతున్న పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా నాట్లు వేసేటప్పుడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎత్తులో ఉన్న తుమ్ములను తొలగించి కిందగా వేయటం లేదా ప్రత్యేక నిధులు మంజూరు కాగానే కల్వర్టును స్థాయిలో ఆధునికరణ పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెలకుదిటి శివ నాగేశ్వరరావు, ఐలపోగు రామయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు .

విరాళం అందిస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం అందజేత

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న నిత్య అన్నదాన పథకమునకు బాపట్ల జిల్లా పర్చూరు మండలము పర్చూరు గ్రామానికి చెందిన కోటా. శ్రీనివాసరావు వెంకటరత్నం దంపతులు శ్రీ సాయి ట్రేడర్స్ పేరుపై లక్ష రూపాయలు డిప్యూటీ కలెక్టర్, కార్యనిర్వహణ అధికారి కె. రమేష్ నాయుడుకు విరాళ ముగా అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ అర్చకులు వేదపండితుల చే ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాద ములు అందజేశారు.

కేసులు ఉపసంహరించుకోవాలి : మంద కృష్ణ

మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని రోడ్డు, రహదారుల గెస్ట్ హౌస్ లో శనివారం ఏం అర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాపునాడు కార్యకర్తలపై విధ్వంసం సష్టించిన కేసులు సైతం ఎత్తివేసిన రాష్ట్ర ప్రభుత్వం శాంతియుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నాలు రాస్తారోకోలు చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని లేనిపక్షంలో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్ మాతంగి దావీదు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయ కులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నేపాక కాంతారావు మాదిగ, జగ్గయ్యపేట నియోజకవర్గ కో కన్వీనర్ జిల్లేపల్లి రమాకాంత్ మాదిగ, ఉమ్మడి కష్ణా జిల్లాల సమన్వయకర్త మంద వెంకటేశ్వరరావు మాదిగ, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యంగ్రతి కోటేశ్వరరావు మాదిగ, ఇంచార్జ్ టిఎన్‌టియుసి మాడుగుల సురేష్ మాదిగ, మందా పిచ్చయ్య మాదిగ, అన్నేపాక దుర్గామహేశ్వర్ రావు మాదిగ పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల, శాఖా గ్రంథాలయం లో 34 రోజులు గా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం శనివారం తో ముగిసింది. చివరి రోజు డాన్స్ మాస్టర్ నెమలి నవీన్ నానీ ,వైదేశి ఏసుదాసు ఇరువురు కలిసి విద్యార్థులకు డాన్స్ నేర్పించారు. భవిత స్కూల్ ఉపాద్యాయుడు ఎం.కనకారావు క్రాఫ్ట్ వర్క్ విద్యార్థులకు నేర్పించారు. కవి,డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వర రావు అరచేతిని ఉపయోగించి కుక్క బొమ్మని ఎలా డ్రాయింగ్ చేయాలో ట్రిక్ చెప్పి అనంతరం కుక్క బొమ్మను గీసి విద్యార్థుల చే గీయించారు. హై స్కూల్ తెలుగు మాస్టర్ యెస్.కె ఇస్మాయిల్ జనరల్ నాలెడ్జ్ లో భాగంగా " పైడిమర్రి వెంకట సుబ్బారావు" పుట్టినరోజు సందర్భంగా. భిన్నత్వంలో ఏకత్వం సూత్రాన్ని అనుసరిస్తున్న అఖండ భారత దేశంలో "భారతదేశం నా మాతభూమి-భారతీయులు అందరు నా సహుదరులు " అనే ప్రతిజ్ఞ గీతంని దేశంలో అన్ని స్కూల్లో ఆలపిస్తున్నారన్నారు. అనంతరం మ్యూజికల్ చైర్స్ ఆడించారు. విద్యార్థులు ఉత్సహంగా మ్యూజికల్ చైర్స్‌లో పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి ఎ. రామచంద్రుడు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాశక్తి-మైలవరం : ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి నట్లుగానే కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న డిఎస్సి కాంట్రాక్టు పారా మెడికల్ సిబ్బంది స్వాగతించారు. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కష్ణప్రసాదును శనివారం ప్రత్యేకంగా కలసిన కాంట్రాక్టు ఉద్యోగులు కతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.జై జగన్ అంటూ నినాదాలు చేశారు.థాంక్యూ సీఎం సర్ అంటూ ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులను శనివారం ఎంపీడీవో దారపు శ్రీనివాస్ పరిశీలించారు. మండలంలోని వేమవరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందించారు. వారికి ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పథకం ద్వారా పనులు చేసే ప్రతి ఒక్కరికీ నిర్దేశించిన కూలిని అందిస్తామని ఎంపిడిఒ తెలిపారు. ప్రతిరోజూ కూలీలు పనులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాంప్రసాద్, టిఎ నాగేశ్వరరావు, ఎఫ్ఎ కొండలరావు తదితరులు పాల్గొన్నారు

చల్లపల్లిలో వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి

స్థానిక గ్రంథాలయంలో శనివారం విద్యార్థి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులకు పుస్తక పఠనం నేర్పించారు. నీతి కథలు, దేశ నాయకుల చరిత్రను బోధించారు. తెలుగు పద్యాలు, ఇంగ్లీష్ కథలు, స్పోకెన్ ఇంగ్లీష్ జనరల్ నాలెడ్జి కొటేషన్స్ నేర్పించారు. క్యారం బోర్డ్, చెస్, స్నేక్ అండ్ లుడోస్ గేమ్స్ నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధి సంస్థ సభ్యులు పి.రవి,వి.శ్రీను ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు గ్రంథాలయ విశిష్టతను వివరించారు. శాఖ గ్రంథాలయ అధికారి కుంభ గణేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బబ్లు, రఘునాథ్, యువకులు తదితరులు పాల్గొన్నారు

63వ రోజు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి

స్వచ్ఛచల్లపల్లి, చల్లపల్లి రాజా కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గంగులవారి పాలెం రోడ్ లోని గస్తీ గది వద్ద ప్రారంభించిన మజ్జిగ పంపిణీ శనివారం 63వ రోజుకు చేరింది. మంగళాపురం పి ఎస్ ఎస్ సొసైటీ సిఇఒ చంద్ర రవికుమార్, వాసవి దంపతులు సహకారం అందించారు. స్వచ్ఛ కార్యకర్త ప్రాతూరి శాస్త్రి, బీడీఆర్ పర్యవేక్షణలో స్వచ్ఛ కార్యకర్తలు, పూర్వ విద్యార్థులు డాక్టర్ మాలెంపాటి గోపాలకృష్ణయ్య, పైడిపాముల కృష్ణకుమారి (సర్పంచ్), తూము వెంకటేశ్వరరావు, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, సుభాషిణి, కొర్రపాటి వీరసింహుడు, మెండు శ్రీను, కె.వెంకటేశ్వరరావు, ఘంటా లీలాకృష్ణ తదితరులు పాల్గొని సేవలు అందించారు.

దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నంలో శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా వీచిన ఈదురుగాలులకు కరగ్రహారం పంచాయితీ క్యాంబెల్ పేటలో తిరుమాని నరసింహారావు, చిప్పల లక్ష్మి ఇంటి పైకప్పు లేచిపోయింది. అయితే ఎలాంటి హాని జరగనప్పటికీ ఆ కుటుంబం తిరిగి ఆ ఇంటిని నిర్మించుకోలేని పరిస్థితిలో వుంది. పేదరికం ప్రభుత్వం, అధికారులు ఎవరూ పట్టించుకోకుండా ఆ పేద కుటుంబం ఇబ్బందులు పడుతుంటే. శనివారం మాజీ మంత్రి కొల్లు రవీంద్ర క్యాంబెల్ పేటలోని తిరుమని నరసింహారావు ఇంటిని పరిశీలించి ఆ ఇంటిని పునరుద్ధరణకు అయ్యే ఖర్చులు తాను భరిస్తానని తక్షణమే పనులు ప్రారంభించుకోవాలని ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

వైసిపి పాలన అధ్వానం : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ

వైసీపీప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలుగా వివిధ రకాల చార్జీలు రూపంలో విద్యుత్ బిల్లులు పెంచుతూ ప్రజలపై రూ.60 వేల కోట్ల భారం వేసిందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం అయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి సోదరుడు అవినాష్‌రెడ్డి పేరుతో ఉన్న శిరిడిసాయి ఎలక్ట్రికల్స్ ద్వారా రూ.2,648 కోట్లు నాసిరకం విద్యుత్ పరికరాల కొనుగోలు చేసి తమ్ముడికి లబ్ధి చేకూర్చారని విమర్శించారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఐదేళ్లలో ఒక్క రూపాయి బిల్లు పెంచడం గాని ఒక గంట విద్యుత్ కోతలు లేవన్నారు. నేడు ఏడాపెడా రేట్లు పెంచడమే కాకుండా అడ్డగోలు విద్యుత్ కోతలతో పరిశ్రమలు, ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు.

పురిటిగడ్డ జూనియర్ కళాశాలకు ఆదరణ

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూలును రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం హైస్కూల్ ప్లస్ ప్రమోట్ చేసి ఇంటర్మీడియట్ విద్యాబోధన ప్రారంభించింది. ఈ విద్యా సంవత్సరం నుంచి పురిటిగడ్డ బాలికల జూనియర్ కళాశాలలో బైపీసీ, సీఈసీ కోర్సులు ప్రవేశపెట్టడంతో గ్రామీణ విద్యార్థినులు ఈ కళాశాలలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి అనుభవజ్ఞులైన వారిని అధ్యాపకులు(పీజీటీ)గా నియమించింది. తెలుగు అధ్యాపకురాలిగా పెద తుమ్మిడి ఎస్.కే.కే.ఎం జెడ్పీ హైస్కూలు నుంచి ఒలేటి ఉమా సరస్వతి, ఇంగ్లీష్ అధ్యాపకురాలిగా పెదకళ్లేపల్లి జెడ్పీ హైస్కూల్ నుంచి నాదెళ్ల పావనేశ్వరి, బోటనీ అధ్యాపకురాలిగా భట్లపెనుమర్రు నుంచి యక్కటి రాజమహేశ్వరి, జువాలజీ అధ్యాపకురాలిగా కైకలూరు మండలం పెదలంక జెడ్పీ హైస్కూల్ నుంచి బి.నాగలక్ష్మి, ఫిజిక్స్ అధ్యాపకురాలిగా మోపిదేవి జెడ్పీ హైస్కూల్ నుంచి సీహెచ్.లక్ష్మి, కెమిస్ట్రీ అధ్యాపకురాలిగా కోసూరు జెడ్పీ హైస్కూల్ నుంచి టి.మణి మాధవి నియమితులయ్యారు. సివిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులను త్రిబుల్ ఎంఎ, బీఈడీ చేసిన అల్లూరి సుజాత బోధిస్తారు. ప్రిన్సిపాల్ కేబీఎన్ శర్మ ఆధ్వర్యంలో నూతన అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు పురిటిగడ్డ పరిసర గ్రామాల్లో ఇప్పటికే ఇంటింటి ప్రచారం పూర్తి చేశారు. 44 మంది విద్యార్థినుల తల్లిదండ్రులు ఈ కళాశాలలో చేర్పేందుకు అంగీకారం తెలుపగా, వీరిలో 35 మంది బైపీసీ కోర్సు కోరుకున్నారు. ఈ కళాశాలలో బైపీసీ బోధనకు అన్ని సబ్జెక్టుల అధ్యాపకులు సిద్ధంగా ఉన్నారు.

ఘనంగా బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

హిందూపురం శాసనసభ్యులు ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకష్ణ 63వ పుట్టినరోజు వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం జరిగాయి. చల్లపల్లి: హిందూపురం శాసనసభ్యులు ప్రముఖ సినీ నటుడు నటసింహం నందమూరి ఉచిత వైద్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు. **గుడివాడ :** వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, సినీ హీరో బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం

గుడివాడలో

గన్నవరంలో

బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు చల్లపల్లిలో శనివారం ఘనంగా నిర్వహించారు. సూరపనేని రవి ఆధ్వర్యంలో స్థానిక సంతబజారు సెంటర్‌లో శ్రీ రామా క్లాత్ షోరూమ్(రోశయ్య బట్టల కొట్టు) వద్ద జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని నానిలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోర్ల శివ, అంబటి భువనేశ్వరరావు, ముమ్మనేని సనీ తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** గన్నవరంలో సినీ హీరో,హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ దుర్గా ఫిలిమ్స్ అధినేత తుమ్మల రాము ఆధ్వర్యంలో గన్నవరం లో కేక్ కటింగ్ చేశారు. రాము మాట్లాడుతూ అభిమానుల మధ్య బాలకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గత 5 ఏళ్లుగా బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. బాలకృష్ణ బసవ తారకం హాస్పిటల్ ద్వారా ఎంతోమంది పేదలకు అందిస్తున్న

బైపాస్‌రోడ్డులోని వెనిగండ్ల రాము కార్యాలయంలో హిందుపురం ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకష్ణ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత బాలయ్య అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలకష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజా, నాయకులు గుత్తా చంటి, గద్దం ప్రకాష్‌దాస్, రాధాకష్ణ, జోగా బాలకష్ణ, చల్లగుళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏసుపాదం, తులసిరాణి, చిట్టిబాబు, సత్యసాయి, రమేష్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో

పంపిణీకి సిద్ధమైన విద్యా కానుక కిట్లు

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండల వ్యాప్తంగా ఉన్న 46 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు అందజేసేందుకు శనివారం సిద్ధం చేశారు. ఈ నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయా తరగతుల విద్యార్థులకు సంబంధించి కిట్లను విద్యార్థులకు అందజేసేలా ఉపాధ్యాయులు సిద్ధం చేశారు. మొత్తం 46 పాఠశాలకు 2180 కిట్లు ప్రభుత్వం నుంచి రాగా, ఆయా పాఠశాల

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందజేసినట్లు ఎంఇఒ ఎన్.శివశంకర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ విద్యాసంవత్సరంలో జగనన్న విద్యాకానుక కిట్లు పాఠశాలలు తెరవక ముందే ఆయా పాఠశాలలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కిట్ లో బ్యాగ్, షూస్, బెల్టు, సాక్సులు, డిక్షనరీ, యూనిఫాం, నోట్ బుక్స్, టెస్ట్ బుక్స్ ఉంటాయని తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు శనివారం కిట్లను సిద్ధపరిచి సోమవారం విద్యార్థులకు అందజేయనున్నారు.

ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్రంలో తరచూ విద్యుత్ ఛార్జీలు పెంచడంపై రాష్ట్ర ప్రభుత్వం వైసీపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని టిడిపి

మాట్లాడుతున్న నాయకులు

నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, బండే రాఘవ, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజామోహనరావు, యలవర్తి చిన్న, కొండవీటి పాండురంగారావు, రేపల్లె కృష్ణారావు, తండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

14న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రెస్ సొసైటీ అవనిగడ్డ సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం అవనిగడ్డలోని రెవెన్యూ సమావేశ మందిరంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ వంగర శేషగిరిరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభించనున్నట్లు చెప్పారు అందువల్ల రక్త దాతలు భారీ సంఖ్యలో విచ్చేసి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు

మూడిళ్లు దగ్ధం

ప్రజాశక్తి గూడూరు

గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు ఇళ్లు దగ్ధమయ్యాయి.స్థానికులు సమాచారం అందజేయడం తో అగ్నిమాపక శాఖాధికారులు మచిలీపట్నం నుండి హుటాహుటిన వచ్చి ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు తెలిపారు.

వైఎస్సార్ బీమా మంజూరు

ప్రజాశక్తి-గన్నవరం

అల్లాపురం గ్రామానికి చెందిన మన్నెం ఫణీంద్ర బ్రెయిన్ ట్యూమర్‌తో శనివారం మరణించాడు. వైఎస్సార్ బీమా కింద రూ.లక్ష మంజూరైంది. తక్షణ సహాయంగా మట్టి ఖర్చుల కింద రూ.10 వేలు అందజేశారు. అల్లాపురం సర్పంచ్ డొక్కు సాంబశివవెంకన్నబాబు, అల్లాపురం పంచాయతీ సెక్రటరీ కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఆవుటపల్లి శివప్రసాద్, వార్డ్ నంబర్లు రాము ,అచ్చియ్య, బాలశౌరి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ హిమబిందు పాల్గొన్నారు.

నేడు ఉచిత మధుమేహ వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవా భవనంలో ఆదివారం ఉచిత మధుమేహ వ్యాధి శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొసరాజు బాపయ్య చౌదరి సహకారంతో ఉచితంగా బీపీ షుగర్ టెస్ట్‌లు చేసి మందులు అందజేయనున్నట్లు తెలిపారు.

12 నుంచి ఉచిత యోగా తరగతులు

ఉయ్యూరు: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాత్విక్ యోగా ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి 21వ తేదీ వరకు ఉయ్యూరులో విష్ణాలయం వెనుక ఆదిరాజు వెంకటరం గయ్య మెమోరియల్ హాలులో ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా గురువు జి.కృష్ణ తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
ఆదివారం
11 జూన్ 2023

కదం తొక్కిన కౌలురైతులు

● తోట్లవల్లూరులో రెండు రాష్ట్రజాతాలకు ఘనస్వాగతం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, తోట్లవల్లూరు

కౌలు రైతు చట్టం (సిసిఆర్‌సి)ని సవరించాలనీ, భూ యజమాని సంతకం నిబంధనను తొలగించాలనీ, కోటి మంది కౌలు రైతుల జీవితాలను కాడాలని కోరుతూ ఎపి కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో సమరశీల పోరాటం జరుగుతోంది. ఈ పోరాటాన్ని ఉధృతం చేసే క్రమంలో భాగంగా చేపట్టిన రాష్ట్ర జాతాలకు కౌలు రైతుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఈనెల ఐదోతేదీన అనకాపల్లి జిల్లా నుంచి ఒక జాతా, ఏడోతేదీన నెల్లూరు జిల్లానుంచి మరో జాతా ప్రారంభమైన విషయం తెలిసిందే. అనకాపల్లి నుంచి ప్రారంభమైన జాతా ఏలూరు జిల్లా మీదుగా కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మీదుగా హనుమాన్‌జంక్షన్‌కు వచ్చింది. అక్కడి నుంచి గన్నవరం, కంకిపాడు, పెనమలూరు మండలాల మీదుగా తోట్లవల్లూరు మండలం చేరుకుంది. నెల్లూరు జిల్లాలో ప్రారంభమైన జాతా గుంటూరు జిల్లా కొల్లూరు నుంచి కృష్ణాజిల్లా ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలోకి ప్రవేశించింది. అక్కడ నుండి కరకట్ట మీదుగా పమిడిముక్కల మండలం అప్పారావుపేట, ఐనపూరు లంకపల్లి, తొట్లవల్లూరు మండలం ఐలూరు, గుర్విందగుంట మీదుగా తోట్లవల్లూరు చేరుకుంది. ఈ రెండు జాతాలు తోట్లవల్లూరు చేరుకున్న సందర్భంగా తోట్లవల్లూరులో శనివారం సాయంత్రం పాదయాత్ర జరిగింది. సెంటర్‌లో యాత్రను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు జెండా ఊపి ప్రారంభించారు. తొలుత తోట్లవల్లూరు సెంటర్లో జరిగిన బహిరంగ సభకు ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కె.శివనాగేంద్రం అధ్యక్షత వహించారు. ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి దడాల సుబ్బారావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ మాట్లాడారు. ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీపతి, కృష్ణాజిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, వ్యకాస జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పర్చూరి ధనశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.శైలజ,లుక్కా వెంకటశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. తోట్లవల్లూరు సెంటర్ నుంచి వల్లూరుపాలెం సెంటర్ వరకూ పాదయాత్ర కొనసాగింది. గన్నవరం, హనుమాన్‌జంక్షన్‌లో జాతాలకు ఘన స్వాగతం లభించింది. జిల్లా నలుమూలల నుంచి కౌలు రైతులు హాజరయ్యారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. నెల్లూరులో ప్రారంభమైన జాతాలో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ , అనకాపల్లి నుండి వచ్చిన జాతాలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ

కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు ఇవ్వకపోవటంతో రైతు భరోసా, పంట రుణాలు అందడం లేదని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ విమర్శించారు. వ్యవసాయ సంక్షోభం కారణంగా భూ యజమానులు సాగు వదిలి పెట్టి ..భూములు కౌలు రైతులకు కౌలుకు ఇస్తున్నారన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించడంతోనే కౌలు రైతులకు సీసీఆర్సీలు అందడం లేదన్నారు. ఆదాయ, కుల, ఇతర ధ్రువీకరణ పత్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇస్తున్న అధికారులు సిసిఆర్సి కార్డులకు మాత్రం భూ యజమాని ఆమోదం తప్పనిసరి అనటం దారుణమన్నారు. 50 కుటుంబాలకు ఒక వలంటీర్ ఉన్నా కౌలు రైతులను గుర్తించి కార్డులు మంజూరు చేయించడం లేదన్నారు. భూస్వాములను ధనిక రైతులను మెప్పించడానికి కౌలు రైతులను గుర్తించేందుకు ప్రభుత్వం నిరాకరిస్తోందన్నారు. పండిన పంటల్లో ఆరో వంతు మాత్రమే కౌలుగా తీసుకోవాలని 1956 చట్టం చెబుతోందన్నారు.

ఆకట్టుకున్న ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

కౌలురైతుల రక్షణయాత్ర, పాదయాత్ర ప్రారంభ సభ తోట్లవల్లూరు ప్రధాన సెంటర్లో శనివారం కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె. శివానాగేంద్రం అధ్యక్షతన జరిగింది. కౌలు రైతు చట్టాన్ని సవరించాలని, భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలుదారులకు సిసిఆర్సి కార్డు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా జీపు జాతాలు నిర్వహిస్తున్న బృందం శనివారం తోట్ల వల్లూరుకు చేరుకుంది. జూన్ 5న అనకాపల్లిలో, జూన్ 7 నెల్లూరులో ప్రారంభమైన జీపు జాతాలు తోట్లవల్లూరు కు చేరడంతో సిఐటియు నాయకులు ఈ జాత బందానికి పూలు జిమ్ముతు స్వాగతం పలికారు. ప్రజానాట్యమండలి గాయకులు గీతాలతో అలరించారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకష్ణ,రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వాలు ఆదుకొని రుణాలు మంజూరు చేసి, వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా పనిచేయాలన్నారు. కౌల్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, జిల్లా కార్యదర్శి పి.రంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, శ్రామిక మహిళా కన్వీనర్ పి.ధనశ్రీ,అంగన్వాడి వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు జి. కుమారి, ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి వీ.స్వరూప రాణి, సిఐటియు కంకిపాడు కార్యదర్శి టి.నరేష్,పామర్రు కార్యదర్శి గంగాధర్ ప్రసాద్, తోట్లవల్లూరు రైతు సంఘం అధ్యక్షులు చాగంటిపాటి వెంకట సుబ్బారావు, కార్యదర్శి లెనిన్ బాబు పాల్గొన్నారు. తోట్లవల్లూరు ప్రధాన సెంటర్లో ప్రారంభమైన ప్రారంభ సభ అనంతరం పాదయాత్రతో కౌలు రైతులు అంతా వల్లూరు పాలెం గ్రామానికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు పాదయాత్ర ప్రారంభమై 12వ తేదీ విజయవాడ మీదుగా మంగళగిరి సీసీఎల్ ఆఫీస్ కు చేరుకుంటుందని తెలిపారు.

సమరశీల పోరాటం

● ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : రాష్ట్రంలోని కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్నామని ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు చెప్పారు. తోట్లవల్లూరులో శనివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయటానికి పూనుకుందన్నారు. రాష్ట్రప్రభుత్వం కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వటానికి భూ యజమాని నిబంధన విధించటంలో కార్డులు అందే పరిస్థితి లేదన్నారు. భూ యజమాని సంతకం తొలగించి కోటిమంది కౌలు రైతుల జీవితాలను కాపాడాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతు చట్టం (సిసిఆర్‌సి)ని సవరించాలనీ, కౌలు రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎపి కౌలురైతుసంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రెండు జాతాలు పర్యటిస్తున్నాయనానరు. ఈనెల ఐదో తేదీన అనకాపల్లి, ఏడోతేదీన నెల్లూరు నుంచి ప్రారంభమైన జాతాలకు పర్యటించిన ప్రాంతాల్లో విశేష స్పందన లభించిందన్నారు. ఆదివారం వల్లూరు పాలెం నుంచి పాదయాత్ర కొనసాగుతుందన్నారు. 12న విజయవాడ నుంచి ప్రకాశం బ్యారేజీ మీదుగా మంగళగిరిలోని సిసిఎల్‌ఎ కార్యాలయం వరకూ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. అక్కడ జరిగే రాయబారంలో వేలాదిగా కౌలు రైతులు పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు.

వై.రాధాకృష్ణ జాతా బృందానికి స్వాగతం పలుకుతున్న నాయకులు

సిసిఆర్‌సి కార్డులు లేకపోవటంతో కౌలు రైతులకు ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారాలు , పంటల బీమా అందడం లేదన్నారు. ఈ పరిస్థితుల్లోనే ఒక్కొక్క కౌలు రైతు కుటుంబం రూ.2 లక్షల నుంచి రూ.20 లక్షల వరకూ అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. పండించిన పంటను భూ యజమాని పేరుతోనే అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. పంటల సాగు పేరుతో ప్రభుత్వాలు అనేక రాయితీలు ఇస్తున్నా వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు ఏ ఒక్కటి అందటం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయిన పంటలకు బీమా, నష్టపరిహారాలు అందక కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

హనుమాన్‌జంక్షన్‌లో...

గన్నవరంలో...

గన్నవరం, బాపులపాడులో ఘనస్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం

అనకాపల్లి జిల్లా నుంచి ప్రారంభమై ఏలూరు జిల్లా నుంచి కృష్ణాజిల్లాలో ప్రవేశించిన కౌలు రైతు రక్షణ యాత్రకు వివిధ సంఘాల నాయకులు ఘనస్వాగతం పలికారు. సీఐటీయూ నాయకులు నల్లి ఆంజనేయులు, రాజనాల సురేష్, వడ్డీ గిరిధర్, నోచర్ల నాగేశ్వరావు, రైతు సంఘం మండల కార్యదర్శి తోట సాంబశివరావు స్వాగతం పలికారు. ఈ యాత్రలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి మరపు సూర్యనారాయణ, కౌలు రైతుసంఘం అధ్యక్షులు శ్రీనివాసు పాల్గొన్నారు. గన్నవరం మెయిన్ సెంటరులో జీపుజాతాకు ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర జాతాకు స్వాగతం పలికిన వారిలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు, ఉంగుటూరు మండల నాయకులు అజ్మీర వెంకటేశ్వరరావు, బేతా శ్రీనివాసరావు, నల్లి ఆంజనేయులు, అబ్దుల్ భారి, టీవీ లక్ష్మణ స్వామి, కె.వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, సాంబశివరావు, అనుమోలు వెంకటేశ్వరరావు, ఉదయ భాస్కర్ రావు మిరప నాగేశ్వరరావు, మాదిరెడ్డి చిన్న తదితరులు ఉన్నారు.

సిసిఆర్‌సి చట్టాన్ని సవరించాలని వినతి

బంటుమిల్లి : కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలనీ, కార్డుకోసం యజమాని సంతకం పెట్టాలనే నిబంధనను తొలగించాలని కోరుతూ ఎపి బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బంటుమిల్లి డిటికి వినతిపత్రాన్ని అందజేశారు. ఎపి కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు ఈద నాగరాజు, ఉపాధ్యక్షుడు జంధ్యావుల కన్న బాబు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు, ధనశ్రీ పాల్గొన్నారు.

వత్సవాయి : సిసిఆర్సి చట్టాన్ని సవరించాలని కౌలు రైతుల సంఘం మండల అధ్యక్షులు జాను కోటయ్య డిమాండ్ చేశారు. వత్సవాయి మండల కేంద్రంలోని రైతుభరోసా కేంద్రం అధికారికి వినతిపత్రం సమర్పించారు. కౌలురైతు ,సంఘం నాయకులు వై.వెంకట రత్నం, ఆర్.మోహనరావు, జి.బాలాజీ, వి.వీరభద్రం, జి.ప్రకాశరావు, సీఐటీయు నాయకులు బి.రాము తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో...


వత్సవాయిలో...

12న విజయవాడలో జరిగే కౌలు రైతుల పాదయాత్రను జయప్రదం చేయాలి

● చనుమోలు సైదులు, కౌలు రైతుల సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి-నందిగామ : కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 12న విజయవాడ నుండి మంగళగిరి సిసిఎల్‌ఎ కార్యాలయం వరకు జరిగే కౌలు రైతుల పాదయాత్రకు ఎన్‌టిఆర్ జిల్లా నుండి పెద్ద సంఖ్యలో కౌలు రైతులు తరలిరావాలి. కౌలు రైతులకు కౌలు చట్టాన్ని అమలు చేయాలని, భూ యజమాని సంతకం అనే నిబంధన ఖచ్చితంగా తొలగించాలి. గ్రామ సభల ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ప్రతి కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం షఉ్యరిటీ లేకుండా పంట రుణాలు ఇవ్వాలి. పంటల భీమా, నష్ట పరిహారాలు, పంటలను అమ్ముకునే అవకాశం కల్పించాలి. పెరిగిన ధరల రీత్యా కౌలు రైతులకు రైతు భరోసా రూ.25 వేలు పెంచాలి. ఓసి రైతులకు కూడా రైతు భరోసా అమలు చేయాలి. కేరళ తరహా రుణ విముక్తి చట్టాన్ని చేసి కౌలు, సన్న, చిన్న కారు రైతుల రుణాలు రద్దు చేయాలి. దేవాలయ భూముల కౌలు రైతులు అందరికి కార్డులు, రుణాలు ఇవ్వాలి.

ఎం.సూర్యనారాయణను అభినందిస్తున్న నాయకులు

నినాదాలు చేస్తున్న నాయకులు

రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.హరిబాబుకు బొకే అందిస్తున్న దృశ్యం

స్వాగతం పలుకుతున్న శ్రామిక మహిళా నాయకులు

సభకు హాజరైన కౌలు రైతులు

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : విద్యుత్తు కన్స్యూమర్ చార్జీ, ఇంధన సర్దుబాటు చార్జీ, ట్రూఅప్ చార్జీల పేరుతో మూడు రకాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేసిన రూ. 20వేల కోట్ల అదనపు విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ అదనపు ఛార్జీలను, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా శనివారం స్థానిక కోనేరు సెంటర్‌లో ధర్నా నిర్వహించి కరెంట్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వినియోగదారుడు 10 సంవత్సరాల క్రితం వాడుకున్న కరెంటుకు బిల్లు ఆనాడే చెల్లించారన్నారు. వైసిపి ప్రభుత్వం పది సంవత్సరాల క్రితం వాడిన కరెంటుకి, యూనిట్ కి 40 పైసలు చొప్పున ఇంధన సర్‌ఛార్జి, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వసూలు చేయటం అన్యాయమన్నారు. దీనికి తోడు స్మార్ట్ మీటర్ల పేరుతో రాబోయే 120 నెలల పాటు గృహానికి రూ.120 నుంచి రూ.200 వసూలు చేయటం ద్వారా ప్రజలపై అధిక భారం పడుతోందన్నారు. విద్యుత్ భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ ప్రజలపై అదనపు భారాలను తగ్గించాలనీ, సర్దుబాటు పేరుతో వేస్తున్న విద్యుత్తు, అదనపు భారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్ మాట్లాడారు. సిపిఎం కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు, ఎండి యూనస్, టి.చంద్రపాల్, ఐద్వా కార్యదర్శి కె.సుజాత, ఎల్ఐసి యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్, పార్టీ నాయకులు డి.సత్యనారాయణ, ఎంఏ బెనర్జీ, జె.నాగశివ పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న నాయకులు

పసుపు కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఉయ్యూరు: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకు లబ్ధి పొందాలని ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏపి మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పసుపు కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జంపాన కొండరావుతో కలిసి శనివారం ప్రారంభించారు. పసుపు రైతులకు గిట్టుబాటు ధర లభించాలన్న లక్ష్యంతో మార్క్ఫెడ్ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి నిర్ధేశిత నాణ్యతా ప్రమాణాలు కలిగిన పసుపు పంట తీసుకొచ్చి క్వింటాకు రూ.6,850 మద్దతు ధర పొందాలన్నారు. మార్క్ఫెడ్ డిఎం మురళీకిషోర్, హార్టికల్చర్ ఆఫీసర్ ఇ.హరిచంద్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు దాసేరవికుమార్, ఏఎంసీ పాలక మండలి సభ్యులు వూరనాగిన్, నాగరాజు, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

షిల్టును తొలగించాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగుకాలువల్లో షిల్టు తొలగింపు కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. శనివారం 53,34 డివిజన్ల పరిధిలోని డ్రైనేజి, శానిటేషన్, తాగునీరు తదితర అంశాలను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. వర్షాకాలంనకు ముందే ఆయా ప్రాంతాల్లోని మేజర్, మీడియం, మైనర్ డ్రైయిన్లలో పేరుకుపోయిన షిల్టును పూర్తి స్థాయిలో తొలగించి, మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు వీలుగా ఇంజినీరింగ్ అధికారులు పనులు చేయించాలని కమిషనర్ ఆదేశించారు. 53 వ డివిజన్ కొత్తపేట గాంధీహిల్ ప్రక్కన అవుట్ ఫాల్ డ్రెయిన్, 34 వ డివిజన్ కేదారేశ్వరపేట గుంట కాలనీ తదితర ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో కమిషనర్ పర్యటించారు. మేజరు అవుట్ ఫాల్ డ్రెయిన్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ప్రధాన, అంతర్గత రోడ్లలో పారిశుధ్య నిర్వహణ విధానము, సైడ్ డ్రెయిన్స్‌లో మురుగునీటి పారుదల విధానాన్ని పరిశీలించారు.అలాగే 53 వ డివిజన్ కొత్తపేట గాంధీహిల్ ప్రక్కన అవుట్ ఫాల్ డ్రెయిన్ కు ఏర్పాటు చేసినటువంటి ఐరన్ స్క్రీన్ ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణకు అవరోధంగా ఉన్న కాలువల మీద ఆక్రమణలను తొలగించి, డ్రెయిన్స్‌లో పూర్తి స్థాయిలో సిల్ట్ తొలగించాలన్నారు. కాలువలలో చెత్త వ్యర్థ పదార్థాలు పడకుండా చూడాలన్నారు. ఇంజనీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళికా విభాగాల వారు సమన్వయంతో పని చేసి రోడ్లపై నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మ్యాన్ హెూల్, కల్వర్ట్ మూతలు తీసి శుభ్రపరచి, నీటి పారుదల సక్రమముగా ఉండేటట్లు చూడాలన్నారు.అనంతరం 34 వ డివిజన్ కేదారేశ్వరపేట గుంట కాలనీలోని మేజరు అవుట్ ఫాల్ డ్రైయిన్స్‌లో సిల్ట్ తొలగింపు పనులు యుద్ధప్రాతిపధికన చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రెయిన్‌లో సిల్ట్ తొలగించి, దానిని వెంటనే అక్కడి నుంచి వాహనాల ద్వారా దూరంగా తరలించాలన్నారు. డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా విధానానికి సంబంధించి వాటర్ పైప్ లైన్ లీకేజిలు లేకుండా చూడాలని అన్నారు. యు.జీ.డిలో మురుగునీటి పారుదలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ మూర్తి, ప్రజారోగ్య అధికారులు, శానిటరీ ఇన్స్ పెక్టర్లు పాల్గొన్నారు.

సకాలంలో విత్తనాలు పంపిణీ చేయాలి

జాశక్తి - తిరువూరు : నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారుల, రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి శనివారం తిరు వూరులోని తన కార్యాలయంలో సమీ క్షా సమావేశం నిర్వహించారు. తొలకరి వ్యవసాయ పనులు ప్రారంభంకాను న్నందున రైతులకు సకాలంలో నాణ్య మైన విత్తనాలు పంపిణీ చేయాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని అధి కారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నర్సరీల ద్వారా రైతులకు విక్రయించే మిర్చి నారుపై నిరంతరం అధికారుల పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఈకార్యక్ర మంలో ఎన్టీఆర్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ, ఏడిఏ కెనడి, ఏవోలు టిప్పు సుల్తాన్, సాయిశ్రీ, రా జ్యలక్ష్మి, పి.పద్మ, ఏఎంసీ ఛైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, జడ్పిటిసిలు వై.రామ చంద్రారెడ్డి, బి.లోకేశ్వరరెడ్డి, ఏరువ ప్రకాష్ రెడ్డి, జి.చెన్నకేశవరెడ్డి, కె.కిషోర్, టి.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అమెజాన్ ఇ కామర్స్‌లో మార్పులు

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : గత దశాబ్ధకాలంగా అమెజాన్ ఇ - కామర్స్‌లో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి కవిత తెలిపారు. 2011లో సంస్థ అసోసియేట్‌గా కవితారెడ్డి చేరారని దీనితో అప్పటి నుండి కంపెనీలో వేగంగా మార్పులు చోటు చేసుకున్నాయని తెలిపారు. అమెజాన్ ద్వారా వివిధ బ్రాండ్‌లను వినియోగదారులకు అందించడంలో విశేష కృషి చేశారన్నారు. రానున్న కాలంలో కూడా అమెజార్ ద్వారా మరిన్ని సేవలను, సర్వీసులను అందించే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు

గంజాయి స్వాధీనం... నిందితుల అరెస్టు

వివరాలు తెలుపుతున్న ఎసిపి హనుమంతరావు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: అక్రమంగా మత్తు పదార్థాలను కలిగి ఉండి విజయవాడ నగరంలో పలు కేసుల్లో నిందితునిగా ఉన్న షేక్ నాగూర్‌బాషా (బెజవాడ బాషా)ను శనివారం ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పశ్చిమ డివిజన్ ఏసిపి కె.హనుమంతరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్చి 4న ఇబ్రహీంపట్నం సిఐ పి.శ్రీనుకు వచ్చిన సమాచారం మేరకు కొండపల్లిలోని శాంతినగర్ 5వ లైన్‌లో ఉన్న కుందేటి నాగరాజు ఇంటి వద్దకు వెళ్లే సరికి 13 మంది గంజాయి సేవిస్తున్నారు. పోలీస్ వారిని చూసి పారిపోతుండగా 12 మందిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. గత మూడు నెలల నుండి పోలీసుల నుండి తప్పించుకుని తిరుగుతున్న షేక్ నాగూర్‌బాషాను శనివారం దొనబండ వద్ద అనుమానస్పదంగా తిరుగుతుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుండి 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: గంజాయి కలిగివున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మూడు కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన సమాచారం మేరకు రైల్వే అప్‌యార్డ్ వద్ద ఎన్‌టిఆర్ జిల్లా విసన్నపేటకు చెందిన అతుకురి ప్రిన్స్, రావుల అవినాష్ గంజాయి అమ్ముతుండగా వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మూడు కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్లు సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

విద్యుత్ ఛార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీల తక్షణమే ఉపసంహరించుకోవాలని టిడిపి జాతీయ కోశాధికారి, నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. శనివారం శ్రీరాం రాజగోపాల్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఏపీని లోటు విద్యుత్ నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా చంద్రబాబు నాయుడు మార్చారన్నారు.. కానీ 2022 నుంచి విద్యుత్ లోటు కనిపిస్తోందని, కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తాను అని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అయితే కనీసం 3-4 గంటల కరెంట్ కూడా అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధా, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యుత్‌కు సంబంధించి జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయని తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ కోతలను నివారించాలని, ట్రూఅప్ ఛార్జీలను పూర్తిగా రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఒక చేతితో ఇచ్చి రెండు చేతులతో లాక్కునే విధానం అవలంబిస్తూ, ప్రజలను జగన్ లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఏ గ్రామంలోకి వెళ్ళినా అంధకారంలో వుంటున్నాయని, దీనిపై ఈ అసమర్థులు సిగ్గుపడాలని, ఇలాగే కొనసాగితే ప్రజాగ్రహానికి గురికాకతప్పదని తీవ్రంగా హెచ్చరించారు.

ఉమా అరెస్టు పిరికిపంద చర్య

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: పోలవరం సందర్శనకు వెళ్ళిన మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికి పందచర్య అని ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సాకిరి వెంకట నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పోలవరం వెళ్తున్న దేవినేని ఉమామహేశ్వరరావును అక్రమ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. పోలవరం వెళ్తున్న తెలుగుదేశం బృందాన్ని ప్రగడపల్లివద్ద పోలీసులు అడ్డుకోవడం దారుణమన్నారు. ఈ విధంగా పోలీస్‌వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం ఎంతకాలం ప్రతిపక్షాల గొంతు నొక్కుతాయని తీవ్రస్థాయిలో మండిపడ్డాడు.

కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: వివిధ సంస్థలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తక్షణమే గుర్తించి అందరికీ న్యాయం చేయాలనీ అర్హులైన కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోరాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి రెంటపల్లి శ్యామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సూమారు 3లక్షల 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు వివిధ శాఖలలో పనిచేస్తూ ఉండగా కేవలం 10,117 మందిని మాత్రమే కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి వారి సర్వీసులను పర్మినెంట్ చేస్తామని రాష్ట్ర క్యాబినేట్ మంత్రి వర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని తప్పుపడుతూ తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేశారు జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు సుంకర విష్ణుకుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వం మరచిపోయి విద్యుత్ రంగంలో కాంట్రాక్టు కార్మికులు లేనట్లుగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ తక్షణమే మంత్రివర్గ ఉప సంఘం స్పందించి విద్యుత్ రంగంలో ఉన్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తెలుగునాడు కాంట్రాక్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలు నుండి సంస్థలో చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతో ఏదో ఒక రోజున విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ అవుతుందని కార్మికులందరై ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో ప్రభుత్వ విద్యుత్ రంగంలో ఉన్న కాంట్రాక్టు కార్మికులకు మొండిచేయి చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 2013వ సంవత్సరం వరకు విద్యుత్ సంస్థలో ఉన్న కాంట్రాక్టు కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్మికులుగా మార్చి కార్మికుల జీవితాలతో యాజమాన్యం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. 2015వ సంవత్సరంలో కాంట్రాక్టు కార్మికులకు ఐఆర్ 15శాతం జీతాలు పెంచి కాంట్రాక్టు కార్మికులుగా గుర్తింపుని ఇచ్చారు కానీ నేడు విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు కార్మికులే లేరని విద్యుత్ సంస్థలో ఉన్న కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు.

నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ రూరల్ కంచికచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చేరువ వాహనం ద్వారా నేరాలు, వాటి నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్టేషన్ పరిధిలోని చేవిటికల్లు సెంటర్ , అంబేద్కర్ కాలనీ ఏరియాలోని ప్రజలకు, పోలీస్ అధికారులు సిబ్బంది చేరువ వాహనం ద్వారా దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలపై వివరించారు. సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి, వాటి నియంత్రణకు తీసుకునే జాగ్రత్తలు ,ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వంటి విషయాలపై వివరించారు. మహిళా సంబంధిత నేరాల గురించి, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలు, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు , చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.

ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలో చైతన్య కళాశాల ఎదురుగా డాన్ బోస్కో కాంప్లెక్స్ నందు సుజనా ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణ తరగతుల కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ ఏసి శిక్షణ తరగతుల నందు టైలరింగ్ క్లాసులు, కంప్యూటర్ క్లాసులలో సి, సి ప్లస్, పైతాన్, జావా, చిన్నపిల్లలకు డిజిటల్ శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.. నందిగామ పరిసర ప్రాంత ప్రజలు ఈ శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 7382150666 నెంబర్ కి సంప్రదించాలన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరమాచినేని కిరణ్, ప్రముఖ ఉపాధ్యాయులు పాటిబండ్ల విజయ, ప్రముఖ వ్యాపార వేత్తలు నర్వనేని మురళి పాల్గొన్నారు.

టూరిస్టు ప్రదేశంగా గాంధీ పర్వతం : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: గాంధీజీ పర్వతంపై రూ.80 లక్షలతో పునరుద్ధరీకరణ జరిగినటువంటి నక్షత్ర ప్రదర్శనశాలను శనివారం నగర కమిషనర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐ.ఏ.ఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అభివద్ధి చేసినటువంటి ప్లానిటోరియం లోపల సీట్లను మరియు నక్షత్రాలు, గ్రహాలు మరియు ఇతర ఖగోళ వస్తువుల చిత్రాలను ప్రదర్శించే స్క్రీన్ ను పరిశీలించి వివరాలు అడిగితెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేసారు.ఈ సందర్భంలో కమిషనర్ మాట్లాడుతూ గాంధీజీ పర్వతం ఒక టూరిస్ట్ ప్రదేశముగా ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలనే లక్ష్యంగా విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకోని దీనిని అభివద్ధి పరుస్తుందని పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ గాంధీ కొండ చుట్టూ తిరిగే ట్రైన్, లైటింగ్ సౌండ్ సిస్టం, పిల్లలకు ఆకర్షనియంగా ఉండేలా అట పరికరాల ఏర్పాటు వంటి అంశాలపై దష్టి సారించి వాటిలో నేడు కొన్ని ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావటం జరుగుతుందని వివరించారు.ఈ నక్షత్ర ప్రదర్శన శాలను వారం రోజులలో ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) శ్రీమతి కె.వి సత్యవతి, (డిప్యూటీ సిటి ప్లానర్ ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు పాల్గొన్నారు.

గుణదల చోరీ కేసులో దొంగ అరెస్టు

ప్రజాశక్తి-విజయవాడ: గుణదల ఆదర్శ నగర్‌లో చోరీకి పాల్పడిన దొంగను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 840 గ్రాముల బంగారపు నగలు, రూ.1.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి విశాల్ గున్ని తెలిపారు. ఈ మేరకు పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీ వివరాలను ఆయన వెల్లడించారు. సింగ్‌నగర్ వాంబే కాలనీ సమీపంలో అనుమానితుడైన ఆర్.ఆర్.పేటకు చెందిన కోన నాగ దుర్గా మోహన్‌ను అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి బంగారపు నగలు , నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 6న అర్ధరాత్రి సమయంలో గుణదల ఆదర్శనగర్ కాలనిలో ఒక ఇంటికి తాళం వేసి వుండటం గమనించి వెంటనే లోనికి ప్రవేశించి బీరువా తాళాలు తీసి, దానిలోని 54 కాసుల బంగారు వస్తువులను, రూ.2.50 లక్షల నగదును దొంగిలిచాడు. పటమట ఇన్‌స్పెక్టర్ డి కాశీవిశ్వనాథ్,మరో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేశారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు ఇల్లూరి సుగుణ బాబు, మేనేజింగ్ డైరెక్టర్, వసుధ ఇన్‌ఫ్రా, హౌసింగ్ ప్రాజెక్ట్స్ , సెంట్రల్ ఎక్సజ్ కాలనీ, విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

ది.02-06-2023 వ ఉదయం సుమారు గం॥ 8-00ల సమయం లో మా క్లయింటు తాలుకు బ్రీఫ్ కేసు తాడిగడప వద్ద కారులో పెట్టి హెూటల్ కి వెళ్ళగా, కారు లోని బ్రీఫ్ కేసు పోయినది . సదరు బ్రీఫ్ కేసు లో IDFC FIRST BANK, విజయవాడ వారి చెక్కు నెం. 000011 నుండి 000030 వరకు గల సంతకము చేసిన 20 ఖాళీ చెక్కు పుస్తకము, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పండ్రాక బ్రాంచి, కృష్ణా జిల్లా వారి చెక్కు నెం.643594 నుండి 643599 వరకు గల సంతకం చేసిన 5 ఖాళీ చెక్కులు, సంతకము చేసిన ఖాళీ Rs 50/- విలువ గల నాన్ జుడిషియల్ స్టాంపు పేపర్లు -20, సంతకము చేసిన ఖాళీ Rs100/- విలువగల Sl.No. CG216619 AND CG216620 నెంబర్లు గల నాన్ జుడిషియల్ స్టాంపు పేపర్లు సంతకం చేసిన ఖాళీ ప్రామీసరీ నోట్లు 50 పోయినవి. కావున ఎవరికైన దొరికిన యెడల క్రింది అడ్రసు కు తెలియ జేయ వలసినదిగా కోరడమైనది. అదే విధంగా పై సంతకం చేసిన ఖాళీ చెక్కులు, ప్రామీసరీ నోట్లు, నాన్ . జుడిషియల్ స్టాంపు పేపర్లు ఎవరైన దుర్ధేశ పూర్వకంగా దుర్వినియోగపరచిన యెడల వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనబడును మరియు వారు చేయు క్లయిములు నా క్లయింటును బైండోవర్ చేయజాలవు. అని ఇందు మూలంగా యావన్మందికి తెలియ చేయడమైనది.

ఆకుల సంధ్య, ఎ. లక్ష్మీ భవానీ, అడ్వకేట్స్
డోర్ నెం: 10-14-2, ఆకుల వారి వీది
మల్లిఖార్జునపేట, విజయవాడ-1.
సెల్. 9441239699 , 9494493121

Vijayawada,
Date.09/06/23

వెన్నెముక సమస్యలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

సరిగ్గా కూర్చోవడం, సరిగ్గా నుంచోవడం లేకపోతే మెడ, నడుంకి సంబంధించిన సమస్యలు అనేకం వస్తాయని, వెన్నెముకకు సంబంధించిన జీవనశైలిలో మార్పులు గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ప్రముఖ ఫిజియోథెరపిస్టు డాక్టర్ సుదీప్తి వర్ధన్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె 'వెన్నుముక సంబంధిత జీవనశైలి మార్పులు' అంశంపై ప్రసంగించారు. సరైన విధంగా కూర్చోవడం, నుంచోవడం లేనప్పుడు నడుంనొప్పి, తుంటికీలు నొప్పి, కాలునొప్పి, తలనొప్పి వంటివి రావడమే కాకుండా కడుపులో మంట వంటి సమస్యలు కూడా తలెత్తుతాయన్నారు. నడుం నొప్పి విషయంలో జీవనశైలిలో మార్పులు చేసుకుంటే జీవితం సుఖవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మారు పాల్గొన్నారు.

పేరు మార్పు

నా పేరు పిన్నింటి సీత, భర్త.(లేట్) పిన్నింటి వెంకట దుర్గారావు, వయస్సు 61 సం॥, నివాసం. డోర్.నెం.30-20-3/6, శ్రీసాయిరమణ టవర్స్, ఫ్లాట్ నెం.F4, చాపరాలవారి వీధి, సీతారాంపురం, విజయవాడలో నివాసం ఉంటున్నాను. నా యొక్క పాత పేరు పిన్నింటి సీత (PINNINTI SITA). నుండి క్రొత్తగా మార్పు చేసిన తర్వాత పిన్నింటి సీతారావమ్మ (PINNINTI SEETHARAVAMMA) గా మార్పు చేయడమైనది.

OLD NAME :పిన్నింటి సీత PINNINTI SITA.
NEW NAME :పిన్నింటి సీతారావమ్మ PINNINTI SEETHARAVAMMA

పేరు మార్పు

నాపేరు షేక్ అఫ్రోజ్, భర్త షేక్ అబ్దుల్ గౌస్, నివాసం: డోర్.నెం. 8-5-65, ఎస్.పి వీధి, రామయ్య మటన్ కొట్లు దగ్గర, వించిపేట, విజయవాడ తెలియచేయుట ఏమనగా

మా అబ్బాయి పాత పేరుషేక్ అబ్దుల్ రఫి నుండి షేక్ ఆమన్ (SHAIK AMAAN). క్రొత్తగా మార్పు చేయడం జరిగినది. నేటి నుండి షేక్ అబ్దుల్ రఫి ని షేక్ ఆమన్ గా పిలవబడును.

OLD NAME:SHAIK ABDUL RAFI
NEW NAME:SHAIK AMAAN

సమను

మహారాజశ్రీ విజయవాడ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.86/2022 in O.S.No.400/2022

Between:
తాళ్ళ సత్యనారాయణరెడ్డి ...వాది
మరియు
1)డోకల కోటయ్య
2)డోకల సరళవేణి ...ప్రతివాదులు

To,
డోకల కోటయ్య, తండ్రి డోకల కృష్ణాంజనేయులు, డోర్ నెం.10-285-ఎ401, శ్రీ బాలాజీ అపార్టుమెంటు, రెండవ లైను, ఆర్.టి.వో.ఆఫీసు దగ్గర, రాజేంద్ర నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా. **ఆర్-1**
డోకల సరళ వేణి, భర్త డోకల కోటయ్య, డోర్ నెం.10-285-ఎ401, శ్రీ బాలాజీ అపార్టుమెంటు, రెండవ లైను, ఆర్.టి.వో.ఆఫీసు దగ్గర, రాజేంద్ర నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా. **ఆర్-2**

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా-పై నంబరు గల దావాను వాది మీపై మనీ రికవరీ నిమిత్తం పై కోర్టులో దాఖలు చేసియుండగా ఎన్ని పర్యాయములు మీకు సమన్లు పంపిననూ మీరు తీసుకొనుటలేదనియూ, అందువలన ఈ ప్రకటన ద్వారా మీకు పైదావాలో మీ హాజరు నిమిత్తం ది.15-06-2023కు కోర్టువారు వాయిదా వేసియున్నారు. పై తేదీన ఉదయం 10-30 గం.లకు మీరుగానీ, మీ తరపున న్యాయవాది గానీ పై కోర్టునందు హాజరుపడి పై దావాలో మీకు ఆక్షేపణలు ఏమైనా వున్నయెడల తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షములో విచారించి తగు ఉత్తర్వులు జారీ చేయబడునని ఇందుమూలముగా పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

వాయిదా:15-06-2023
(కోర్టు వారి ఉత్తర్వులతో)

ఇట్లు
కరిణి చంటిరాజు,
బి.కాం.,బి.యల్,
వాది తరపున న్యాయవాది, విజయవాడ.

కమీషన్ల కోసమే 'ప్రయివేటు' విద్యుత్ కొనుగోళ్లు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తన అసమర్థత, కమీషన్ల కక్కుర్తితో విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆరోపించారు. శనివారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో

మాట్లాడుతున్న జాస్తి శ్రీధర్

నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ తన కమీషన్ల కోసం ఒక యూనిట్ రూ.4.75 విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రభుత్వ రంగంలోని విద్యుత్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రైవేటు రంగంలో యూనిట్ రూ. 16 కొనుగోలు చేసి ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారన్నారు. అధిక రేటుకు కరెంటు కొనుగోలు చేశామని, ఆ భారాన్ని ట్రూ అఫ్ చార్జీల పేరుతో వినియోగదారునిపై వేయడమే కాకుండా, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2014-19 మధ్య వాడుకున్న విద్యుత్‌కు కూడా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పుడు వసూలు చేస్తున్నారన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి బాబా ప్రసాద్, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. **గన్నవరం :** రాష్ట్రంలో పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని టిడిపి పట్టణ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. టిడిపి గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన దేవినేని ఉమామహేశ్వరరావు, జవహర్, నిమ్మల రామానాయుడు, నిమ్మకాయల చిన్న రాజప్పు, టిడిపి మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావుల అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. పార్లమెంట్ ఉపాధ్యక్షులు జూపల్లి సురేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడపాటి రవికుమార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

నాగ ప్రసాద్ బుస్సే, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడిపల్లి రమాదేవి, సీనియర్ నాయకురాలు దేవినేని సులోచన, మండల మహిళా అధ్యక్షురాలు చిక్కవరపు నాగమణి, తంగిరాల మల్లీశ్వరి, క్లస్టర్ ఇన్‌ఛార్జి తంగిరాల శ్రీనివాసరావు, లీగల్ సెల్ నాయకుడు జాస్తి తాతారావు, జాస్తి మురళి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు అవగాహన

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలం లక్ష్మీపురం దళితవాడ అంగన్వాడీ కేంద్రంలో జన భాగీదారీ కార్యక్రమం శనివారం జరిగింది. అంగన్వాడీ కేంద్రం పరిధిలోని తల్లులు, స్థానికులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా ప్రీస్కూల్ పిల్లలకు విద్యాబోధన గురించి వారికి తెలిపారు. ప్రీ స్కూల్ కిట్లు ద్వారా ఆటపాటలతో విద్యాబోధన, పిపి 1, పిపి2 వర్క్ బుక్స్, యాక్టివిటీ బుక్స్, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ ద్వారా పిల్లలకు విద్యాబోధన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఈదా జోషి మేరీ, తల్లులు, స్థానికులు, అంగన్వాడీ పిల్లలు పాల్గొన్నారు

ప్రతి ముస్లిం మక్కా యాత్ర చేయాలి : ఇక్బాల్

ప్రజాశక్తి-గన్నవరం

ప్రతి ముస్లిం తన జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా మక్కా యాత్ర చేయాలని ముస్తాబాద జామియా మస్జిద్ ఇమామ్ హాఫీజ్ హుసేన్ ఇక్బాల్ పిలుపునిచ్చారు. ముస్తాబాద గ్రామానికి చెందిన మహ్మద్ ఉమర్, మైమున్నిసా దంపతులు శనివారం హజ్ యాత్రకు బయలుదేరి వెళ్తున్న సందర్భంగా ముస్తాబాద్ జామియా మస్జిద్‌లో ప్రార్థనల అనంతరం జామియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో40 రోజులపాటు జరిగే యాత్ర అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. నంబూరులోని మదర్సాలో బస చేసి అక్కడ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకున్న తర్వాత ఆదివారం ఉదయం ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయలుదేరి మక్కా చేరుకుంటారన్నారు. 40 రోజుల మక్కా, మదీనా నగరాల యాత్ర విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

లైఫ్ గ్రౌండ్స్‌లో ఉపవాస ప్రార్థనలు

ప్రజాశక్తి-మొవ్వ

లైఫ్‌గ్రౌండ్స్, మొవ్వలో జరిగే ఉపవాస ప్రార్థనలు శనివారం జరిగాయి. జిల్లాపరిషత్ కో-ఆప్షన్ సభ్యులు, దైవసేవకులు పాస్టర్ వేమూరి పరిశుద్ధరాజు ఆధ్వర్యంలో మొవ్వ పరిసర ప్రాంత దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని పరిశుద్ధరాజు కోరారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బాలశౌరి, కైలే అనిల్‌కుమార్

ఆదర్శప్రాయుడు జగ్జీవన్‌రామ్ : బాలశౌరి

ప్రజాశక్తి-పమిడిముక్కల

పీడిత ప్రజల అభ్యున్నతికోసం పనిచేసిన బాబూ జగ్జీవన్‌రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయులని బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి కొనియాడారు. పమిడిముక్కల మండలంలోని మంటాడ, పమిడిముక్కల, మామిళ్ళపల్లి పంచాయతీ పరిధి గండ్రపువానిగూడెంలో శనివారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గండ్రపువానిగూడెంలో జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గండ్రపువానిగూడెం అభివృద్ధి, రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరుచేస్తానని ఎంపి ప్రకటించారు. నాబార్డ్ నిధులు రూ.50 లక్షలతో పమిడిముక్కల ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంటాడలో రూ.80 లక్షలతో రోడ్ల అభివృద్ధి, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపి బాలశౌరి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధికి ఎంపి బాలశౌరి నిధులు కేటాయించటం పట్ల హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల ఎంపిడిఒ సుధా ప్రవీణ్, తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ వీరమ్మ, మామిడిపల్లి గ్రామ సర్పంచ్ ఆముదాల సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎఇ శరబందిరాజు, సీనియర్ మాస్టారు కొడాలి రవి, వైఎస్సార్ పార్టీ నాయకులు యలమంచిలి గణేష్, మారుపాక మహేశ్వరరావు, పాతూరి చంద్రపాల్, ఎంపీటీసీ గురిందపల్లి వంశీ, పమిడిముక్కల ఎంపిపి కాసాని వేద సుప్రజ, యేనుగు మస్తాన్‌రావు, కంబవు రాంబాబు, కొడాలి రాంబాబు, గంజాల సీతారామయ్య, హనుమంతుడు, మహేష్, అక్కినేని సతీష్, గ్రామ సర్పంచ్ కోట మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-మొవ్వ

మొవ్వ మండలం కోసూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీహనుమాన్ సీతాలక్ష్మణ పరివార సహిత శ్రీ కోదండరామస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ, శిఖరప్రతిష్ఠ, ధ్వజస్తంబ ప్రతిష్ఠా కార్యక్రమాలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. పెదముత్తేవి ముముక్షువు మహాపీఠాధిపతి సీతారాం గురుదేవుల దంపతులు ప్రతిష్ఠా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆర్‌సిసి చైర్మన్ తాతినేని పద్మావతి, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ మురాల శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య) , పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ చందా వెంకటేశ్వరరాజు, రామాలయ అభివృద్ధి ట్రస్ట్‌బోర్డు నిర్వాహకులు చందా వీరవెంకట నాగేశ్వరరాజు, బోరుకోటి ప్రసాదరాజు, చిన్నవీరవెంకట కుటుంబరాజు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలం కపిలేశ్వరపురంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహ పూరిత

క్రికెట్‌టోర్నమెంట్‌లో పాల్గొన్న నాయకులు

వాతావరణంలో కొనసాగుతోంది. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి, యువనేత వర్ల కుమార్ రాజా నేతృత్వంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబుల ఆధ్వర్యంలో మండల పార్టీ యువ నాయకులు చెందులూరి విజయ శంకర్, దానబోయిన వెంకట్ నారాయణ, కలపాల కిషోర్, చెరుకూరి విజయ్ కుమార్, రాసూరి బుద్దాలు, గోగం రామారావు తదితరులు క్రికెట్ ఆడిన వారిలో ఉన్నారు.

వెంట్రప్రగడ-2 వీఆర్వోగా అజయ్

ప్రజాశక్తి-పెదపారుపూడి

సాధారణ బదిలీలలో భాగంగా మండల కేంద్రమైన పెదపారుపూడిలో వీఆర్వోగా పనిచేస్తున్న చాట్ల అజయ్ కుమార్‌ను వెంట్రప్రగడ 2 వీఆర్వోగా బదిలీపై వెళ్లినట్లు అజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సుప్రియ సులే, ప్రఫుల్ పటేల్‌లకు పదవులపై హర్షం

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఎంపీ సుప్రియా సూలే, ఎంపీ ప్రఫుల్ పటేల్‌లను నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ప్రకటించడం పట్ల ఆ పార్టీ మైనార్టీ విభాగం నేషనల్ వైస్ చైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెనమలూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ తీసుకున్న కీలక నిర్ణయంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల శరద్‌పవార్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం, పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆయన తన రాజీనామాను వెనక్కి తీసుకున్నారన్నారు. తాజాగా సుప్రియ సూలే, ప్రఫుల్ పటేల్‌లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ప్రకటించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

ఆటోనగర్ ఏర్పాటుకు వినతి

ఉయ్యూరు: ఉయ్యూరులో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని సీఐటీయు జిల్లాకమిటీ సభ్యుడు బి.రాజేష్

నివాళులర్పిస్తున్న నాయకులు

రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సీఐటీయు కార్యాలయంలో శనివారం ట్రాక్టర్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉయ్యూరులో ఆటోనగర్ ఏర్పాటుచేస్తామన్న అధికారపార్టీ నాయకుల హామీ గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. కార్మికులు ఐక్యతతో ఆటో నగర్ సాధించాలన్నారు. ఇటీవల మృతి చెందిన ట్రాక్టర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు మెంటి సాంబశివరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యూనియన్ కార్యదర్శి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు భూషణం, షరీఫ్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

మునేటిలో పడి బాలుడు మృతి

ప్రజాశక్తి-నందిగామ: మండలంలోని రుద్రవరం గ్రామ స్కీములు వద్ద శనివారం సాయంత్రం వైరా మునేటిలో ముగ్గురు బాలురు ఈతకు దిగారు. తొమ్మిదో తరగతి చదువుతున్న నందిగామ నేతాజీ నగర్ చెందిన జిల్లేపల్లి పుల్లారావు కుమారుడు సుశాంత్ (15)తో పాటు మరో ఇద్దరు యువకులు మున్నేరులో ఈతకు దిగారు. ఇసుక గుంతల్లో యువకులు చిక్కుకోవడంతో ఇద్దరిని స్థానికులు రక్షించారు. సుశాంత్ మరణించాడు. నందిగామ సీఐ హనీష్, ఎస్సైలు పండు దొర, సోమేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూతురిపై అత్యాచారం

ప్రజాశక్తి-నందిగామ: కూతురిపై తండ్రి అత్యాచారం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం నందిగామ మండలం అంబారుపేట గ్రామానికి చెందిన బి.ఆదామ్ తనపై అత్యాచారం చేసినట్టుగా కూతురు నందిగామ పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేసింది. కూతురుకు వివాహమై ఒక బిడ్డకు జన్మనిచ్చి భర్తకు దూరంగా ఉండడంతో తండ్రి ఈ ఘాతుకానికి పాల్పడినట్టు కూతురు ఆరోపించింది. నందిగామ సీఐ కె.హనీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సోచ్‌లో 50 శాతం రాయితీ

ప్రజాశక్తి-హెల్త్ యూనవర్సిటీ: అతిపెద్ద అకేషన్, ఈవెనింగ్ వేర్ బ్రాండ్ సోచ్, అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెడ్ డాట్ సేల్ ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కుమార్ ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని సోచ్ స్టోర్ల వద్ద, ఆన్‌లైన్‌లో ఈ అమ్మకాలు ప్రారంభమయ్యాయని తెలిపారు.. ఈ సేల్‌లో భాగంగా ఆకర్షణీయమైన రీతిలో 50 శాతం వరకూ రాయితీని విస్తతశ్రేణిలో చీరలు, సల్వార్ సూట్లు, కుర్తీలు, టునిక్స్, డ్రెస్ మెటీరియల్స్‌పై పొందవచ్చునని అన్నారు.. వేసవి సీజన్లో సోచ్ యొక్క తేలికపాటి, శ్వాసించతగిన వస్త్రాలపై కూడా సోచ్ రెడ్ డాట్ సేల్ ఇప్పుడు ప్రత్యేకమైన రాయితీలను అందిస్తుందని అన్నారు. విస్తృతశ్రేణి ఉత్పత్తులపై ప్రత్యేకమైన రాయితీలను అందించడంతో పాటుగా ఈ వేసవిని మరింత అందంగా, ప్రత్యేకంగా మలుచుకునేందుకు అనువుగా అద్భుతమైన డీల్స్‌నూ అందిస్తుందని పేర్కొన్నారు.

ఆకట్టుకుంటున్న ఎంజిజడ్‌ఎస్ కారు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇటీవలే మార్కెట్లోకి వచ్చిన ఎంజిజడ్ఎస్ ఈవి కారు వినియోగదారులను ఆకట్టుకుంటుందని, ప్రతినిధి రాకేష్ .బి. ఒక ప్రకటనలో తెలిపారు. జడ్ఎస్ ఈవి ఆకట్టుకునే ఫీచర్స్ ఉన్నాయని తెలిపారు. కారు అత్యంత డిమాండ్ ఉన్న వాహనంగా మారిందని అన్నారు. ఫాస్ట్ ఛార్జర్ ఉపయోగించి కేవలం 50 నిముషాలలో 80 శాతం వరకు ఛార్జ్ చేయవచ్చని తెలిపారు. వివరాలకు దగ్గరలోని డీలర్స్ నందు తెలుసుకోవచ్చని తెలియచేశారు.

12 నుండి జీ తెలుగులో 'మావారు మాస్టారు'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జీ తెలుగు ఛానెల్ లో ఈ నెల 12 నుండి మావారు మాస్టారు సరికొత్త సీరియల్ ప్రారంభమవుతుందని సంస్థ ప్రతినిధి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు 24 గంటలు వినోదం జీ తెలుగు అందిస్తుంది అన్నారు. సోమవారం నుండి శనివారం వరకు ప్రతి రోజు సాయంత్రం 7.30 గంటలకు జూన్ 12 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఎప్పటి కపుడు సరికొత్తగా అందిస్తున్న ఛానల్ ప్రేక్షకులకు వినోదం అందిస్తున్నామన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ దర్శించుకున్నారు. ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

కాంట్రాక్ట్ 'ఫుల్‌టైం' వ్యవస్థగా మారేనా?

ఆదర్శ యజమానిగా వ్యవహరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్టు లేబర్ (అబాలిషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం-1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు అమలు చేయాల్సివుంది. అంటే రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా బేసిక్, డిఎ, హెచ్‌ఆర్‌ఎ, సిసిఎ, లీవులు, జిపిఎఫ్, హెల్త్ కార్డులు తదితర అన్ని సౌకర్యాలు వర్తింప చేయాల్సివుంది. కానీ రాష్ట్రప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 2.45 లక్షలమంది అవుట్‌సోర్సింగ్, 60 మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. తాజాగా రాష్ట్రప్రభుత్వం ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. మిగిలిన వారి గురించి ప్రస్తావించకపోవటంతో వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తమను కూడా క్రమబద్ధీకరించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

హామీ ఘనం.. అమలు కొంచెం

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు పెంచుతామనీ, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామంటూ గత ఎన్నికలకు ముందు వైసిపి తన మేనిఫెస్టోలో ప్రకటించింది. జగన్ ఎన్నికలకు ముందు, సిఎం అయిన తర్వాత కూడా అనేక సందర్భాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకిచ్చిన హామీలను వీలైనంత త్వరలోనే నెరవేరుస్తామని హామీలు గుప్పించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదేళ్లు కావస్తున్నా కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ పూర్తిస్థాయిలో జరగలేదు.

నిర్ణయం చారిత్రాత్మకం...
ఐదేళ్లు సర్వీసుతో రెగ్యులర్ చేస్తేనే అందరికీ న్యాయం

2014 జూన్ నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసింది. రాష్ట్ర చరిత్రలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఇదే ప్రథమం. రెగ్యులర్ చేసినందుకు రాష్ట్రప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల జెఎసి ఆధ్వర్యంలో నాయకులు ప్రభుత్వానికి అభినందలు తెలిపారు. 31.12.2022 డిసెంబర్ 31 నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసుకున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ పథకాలు, యూనివర్శిటీలు, సొసైటీల్లో కూడా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ఆయా సంస్థల్లో రెగ్యులర్‌గా చేసేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నాయి. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, టైంస్కేల్, పార్ట్‌టైం, గెస్ట్ తదితర ఉద్యోగులు వేలాదిమంది పనిచేస్తున్నారు. 25.11.1993కు ముందు నుంచి పనిచేస్తున్న టైంస్కేల్, డైలీవేజ్, కంటింజెంట తదితర క్యాడర్ల ఉద్యోగుల రెగ్యులర్ చేయాల్సివుంది. ఆ ప్రస్తావన ప్రభుత్వం చేయటం లేదు. రెగ్యులరైజేషన్‌లోగా రిటైర్డ అవుతున్న ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సివుంది. అన్ని ప్రభుత్వ శాఖలు, ఎన్‌హెచ్‌ఎం, ఎస్-ఎస్‌ఎతో సహా అన్ని ప్రభుత్వ పథకాలు, స్థానిక సంస్థలు, యూనివర్శిటీలు, ప్రభుత్వ సొసైటీలు, ప్రభుత్వ సంస్థల్లో అవుట్‌సోర్సింగ్, పార్ట్‌టైం కాంట్రాక్ట్, గెస్ట్ తదితర అన్ని క్యాడర్లకు మినమం టైం స్కేల్ (ఎంటిఎస్) అమలు చేయాల్సివుంది. పిఆర్‌సిలోని కనీస వేతనం రూ.20వేలు అమలుచేయాల్సి వుంది. అవుట్‌సోర్స్, పార్ట్‌టైం, గెస్ట్ తదితర క్యాడర్ల ఉద్యోగులను డైరెక్ట్ కాంట్రాక్టులోకి మార్చాలనే డిమాండ్ ఆయా ఉద్యోగుల నుంచి వ్యక్తమవుతోంది. అవుట్ సోర్సింగ్ సర్వీసును పరిగణనలోకి తీసుకుని నిర్ధిష్ట కాలపమితిలో రెగ్యులర్ చేయాల్సివుంది. ఆప్కాస్‌లోని ఉద్యోగులందరినీ ఒక కార్పొరేషనలో వర్తించే సౌకర్యాలన్నింటిని వర్తింప చేయాలని కూడా వారు కోరుతున్నారు.

పోరుబాటకు ఉద్యోగులు సిద్ధం

2009 తర్వాత నియామకం పొందిన వారు క్రమబద్ధీకరణకు అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో 2001 నుంచి 2014 వరకూ కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాలు జరిగాయి. వీరిలో దాదాపు సగం మందికిపైగా 2008, 2009, ఆ తర్వాత సంవత్సరాల్లో నియమాకం పొందిన వారున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం 2009 జూన్ 2 తర్వాత నియామకం పొందిన వారికి క్రమబద్ధీకరణ అర్హత లేదు. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో 2014 జూన్ 2 నాటికి విధుల్లో ఉన్న వారిని క్రమబద్ధీకరణ చేయటంతో ఎక్కువ మంది లబ్ధి పొందారు. అందుకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్‌లో నిబంధనలు విధిస్తున్నారని, తెలంగాణలో మాదిరిగా ఎపిలోనూ అందరికీ లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకే శాఖలో పనిచేస్తూ కొందర్ని రెగ్యులర్ చేస్తూ, కొందర్ని చేయకపోవటం వల్ల వారి మధ్య మనస్పర్ధలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. దశల వారీగా రెగ్యులర్ చేయాలని భావిస్తున్నా.. మిగిలిన వారిని ఎప్పుడు క్రమబద్ధీకరిస్తారనే విషయంలో స్పష్టత లేదు. దీనిపై అధ్యాపకులు, ఉద్యోగులు ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

- యడవల్లి శ్రీనివాసరావు

1 నుండి శాకాంబరీ ఉత్సవాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి ఆధ్వర్యంలో జూలై 1 నుండి 3వ తేదీ వరకూ శాకాంబరీ దేవీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబ తెలిపారు. శనివారం మహామండపం ఆరవ అంతస్తులో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆషాడ మాసంలో పవిత్ర సారే సమర్పించే వారందరూ ముందుగా దేవస్థానం టోల్ ఫ్రీ నెంబర్, లేదా ఫెస్టివల్ విభాగంలో నందు సమాచారం ఇవ్వాలన్నారు. జులై 19 నుండి ఆషాడ మాస సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీకృష్ణ, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీరు కే.వి.ఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వేంకటేశ్వరస్వామి ద్వాదశ బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో రెండు వేల మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. జనసేన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మహేష్ ప్రారంభించారు. విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి దేవాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, పొట్నూరి దుర్గాప్రసాద్, మజ్జి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించకుంటే మరో ఉద్యమం : సిపిఎం

ప్రజాశక్తి-సింగ్‌నగర్: పెంచిన విద్యుత్ ఛార్జీలను ఈ ప్రభుత్వం తగ్గించకుంటే మరో ఉద్యమం తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు హెచ్చరించారు. శనివారం వాంబేకాలనీ 60వ డివిజన్ ఈ బ్లాక్‌లో ఇంటింటికి తిరుగుతూ విద్యుత్ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఇప్పటికే అనేక రకాలుగా ప్రజలపై భారాలు వేస్తూ ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుంటూ పోతుందని, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు, చెత్త పన్ను, ఆస్తి పన్ను పెంచుతుందని విమర్శించారు. ఇవి చాలదన్నట్లు డిజిటల్ మీటర్లు తీసుకురావాలని చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపతి రమణారావు, కె.దుర్గారావు, ఎస్‌కె పీరు సాహెబ్, కె.ఓంకార్, ఎస్.అప్పన్న, కె.రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాణిగారితోటలో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

రాణిగారితోట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ: విద్యుత్ భారాలు మోపితే బషీర్‌బాగ్ లాంటి మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తోందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. విద్యుత్ భారాలు మోపొద్దని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ రాణాగారితోట విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలో రూ.25 వేల కోట్ల విద్యుత్ భారాన్ని అదనపు ఛార్జీల పేరుతో వినియోగదారులపై మోపిందని ఆందోళన వ్యక్తం చేశారు. 2014 లో వినియోగించిన విద్యుత్‌కు సర్దుబాటు ఛార్జీల పేరుతో ఇప్పుడు వసూలు చేయడం దారుణమన్నారు. గతంలో విద్యుత్ భారాలు మోపిన ఆనాటి టిడిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపారని, అదే పరిస్థితి ఇప్పటి వైసిపి ప్రభుత్వానికి పట్టకుండా ఉండాలంటే విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల కృష్ణ, తమ్మిన చంద్రశేఖర్, బి.చిన్నారావు, గురుమూర్తి, కె.రమణ, కందుకూరి వెంకటేశ్వరరావు, వై.కష్ణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వాంబేకాలనీలో విద్యుత్ బిల్లులు చూపుతున్న మహిళలు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.